## విశాఖ నక్షత్రము

విశాఖ నక్షత్రము 1,2,3 పాదములు తుల యందు 4వ పాదము వృశ్చిక రాశి యందు కలవు.

తుల రాశి

మొదటి పాదము 20. 00 నుంచి 23. 30 - తీ

రెండవ పాదము 23. 20 నుంచి 26. 40 - తూ

మూడవ పాదము 26. 40 నుంచి 30. 00 - తే

వృశ్చిక రాశి

నాలుగవ పాదము 0. 00 నుంచి 3. 20 - తో

1. జనకాల దశాధిపతి : గురు దశ 16 సంవత్సరములు
2. నక్షత్ర రాష్యాధిపతి : 1,2,3 పాదములకు శుక్రుడు, 4వ పాదమునకు కుజుడు
3. నాడి : అంత్య నాడి
4. గణము : రాక్షస గణము
5. యోని : పులి
6. రజ్జు : ఉదర
7. నక్షత్రము: అపసవ్య
8. జాతి : స్త్రీ
9. ప్రవృత్తి : సాత్విక
10. స్థితి: శ్లేష్మ
11. జపసంఖ్య : 16, 000
12. నవధాన్యములు: శనగలు
13. నక్షత్రాధిపతి: ఇంద్రాగ్నులు
14. ముఖము: అదో
15. ఇష్టదేవత: నమక పారాయణము
16. అదృష్ట నక్షత్రము: పుష్యమి

sakalapoojalu

17. వ్యతిరేక నక్షత్రము: రోహిణి

18. వేద నక్షత్రములు: కృత్తిక శ్రవణ

19. దరించ వలసిన దైవాంశ రుద్రాక్ష : పంచముఖి

20. వృక్షము: నాగకేసరి

21. పక్షి: గరుడ

22. అదృష్ట దిశ : 1,2,3 పాదములకు - పడమర, 4వ పాదమునకు - ఉత్తర

23. అదృష్ట వారము: 1,2,3 పాదములకు - బుధవారము , 4వ పాదమునకు - సోమవారము

24. అదృష్ట రంగు: 1,2,3 పాదములకు - నారింజ రంగు, 4వ పాదమునకు - గోధుమరంగు

25. ఉంగరపు రాయి : 1,2,3 పాదములకు - పచ్చ, 4వ పాదమునకు - ముత్యము

26. వర్ణము: 1,2,3 పాదములు - చండాల, 4వ పాదము - శూద్ర

27. అనుకూల నక్షత్రములు: 1,2,3 పాదములకు అశ్విని, పుష్యమి, మఖ స్వాతి, మూల, ఉత్తరాభాద్ర, 4వ పాదమునకు అశ్విని, కృత్తిక, పుష్యమి, మఖ, ఉత్తర, అనూరాధ, ఉత్తరాషాడ

28. ప్రతికూల నక్షత్రము: 1,2,3 పాదములకు కృత్తిక, రోహిణి, ఉత్తర, హస్త, జ్యేష్ట, ఉత్తరాషాడ, శ్రవణము, ధనిష్ఠ. 4వ పాదమునకు - రోహిణి, ఆరుద్ర, పునర్వసు, ఆశ్లేష స్వాతి పూర్వాషాడ, శతభిష, పూర్వాభాద్ర, రేవతి

## విశాఖ నక్షత్రము వివిధ పాదములందు జన్మించిన దోషములు, స్వభావములు

ఏ పాదములో శిశువు జన్మించినను సామాన్య దోషము, విశాఖ నక్షత్రము నందు జన్మించిన వారు వాక్చాతుర్యము గలవారై ధనార్జన పరులగుదురు, ఇంద్రియ నిగ్రహము గలవారు, నిష్కపటులు, ఏదో ఒక శాస్త్రము గాని, కలయందు గాని ఆరితేరిన వారు. తండ్రి యందు అనురాగమదికము, పారమార్ధిక చింతన గలవారు, సమబుద్ది కలిగి బహువిషయ జ్ఞాన మార్జిన్తు రు తమ మనోరధము నెరవేర్చుకొనుటకు నిరంతరమూ కృషి చేయుదురు, అతి సూక్ష్మ మృదు హృదయులు, పిత్రార్జితము వ్యయము అగును, సూక్ష్మ విజ్ఞాన శాస్త్ర పరిశోధనా ప్రీతి గలవారు, క్రమ మార్గానుసారుల వాలే నుండి ఇతర మార్గముల జయ మొందగలరు, జీవిత రహస్యముల పరిశోధించుట యందు అభిలాషులు, సాంఘిక కార్యములందు ఉత్సాహము చూపుదురు, ఆత్మా శుద్ధి కావింప నిరంతర కృషి చేయుదురు. గురుదశతో జీవితము ప్రారంభం ఔతుంది కనుక బాల్యము సుఖముగా జరుగుతుంది. తాల్లి తండ్రులు కుంటుంబ సభ్యుల మధ్య గారాబంగా

sakalapoojalu

జీవితము మొదలౌతుంది. వీరికి మొండితనము ఎక్కువ. అనుకున్నది అమలు చెస్తారు విరికి సలహాలు చెప్పి మార్చాలని అనుకోవడము వ్యర్థము. వీరికి సహాయము చేసిన వారికి కూడా వీరు సహకరించడానికి మనస్కరించదు. వారు చేసిన సహాయాన్ని భూతద్దములో చూపిస్తారు అనర్హులైన వారికి సంపూర్ణ సహకారాలు అందిస్తారు అయినా వారి వలన ముప్పు కూడా పొంచి ఉంటుంది. భార్య లెక స్త్రి సహాయము లేనిదే వీరు రాణించ లేరు. వైద్య, వ్యాపార, సాంకేతిక రంగాలలో, అర్థికపరమైన వ్యాపారాలలొ పట్టు సాధిస్తారు రాజకియ ప్రవేశము చెస్తే ఉన్నత పదవులు వస్తాయి మంచి సలహాదారుల వలన ప్రయోజనాలు ఉంటాయి. వంశాపారంపర్య ఆస్థులుసంక్రమిస్థాయి స్వంతగా అంతకంటే అధికమైన ఆస్తులుసంపాదిస్తారు సంతానము వలన ఖ్యాతి లభిస్తుంది ఆధ్యాత్మిక రంగము వారి వలన మోసానికి గురిఔతారు. అన్యభాషలు నేర్చుకుంటారు. సాంకేతిక రంగం ఆధారముగా ఇతర రంగాలలో ప్రవేశించి ఆ రంగములో విజయము సాధించి ప్రముఖ్యత సాధిస్తారు చదివిన చదువుకు చెసె ఉద్యోగానికి సమ్బంధము ఉండదు. ఉద్యోగములో బదిలీలు పొంచి ఉంటాయి. అవినీతి ఆరోపణలకు ఆస్కారము ఉంది. రాజకీయ నాయకులతో జాగ్రత్తగా వ్యవహరించాలి.వారి వలన నష్టము ప్రయోజనము సమముగా ఉంటాయి. కఠినమైన మనస్తత్వము ఉంటుంది. విదేశీపౌరసత్వము లభిస్తుంది జీవితములో కనీస అవసరాలను తీర్చుకుంటారు. కుటుంబసభ్యుల మీద తప్ప ఇతరుల మీద ప్రేమాభిమానాలు తక్కువ. భయము, పొదుపు, జాగ్రత్త, విజ్ఞానము జివితములో సమపాళ్ళలో ఉంటాయి. ఏభై సంవత్సరాల అనంతరము జీవితము సుఖవంతముగా జరుగుతుంది కనుక వృద్ధాప్యము సుఖవంతముగా జరుగుతుంది.ఈ నక్షత్రము వదూవరులకు వివాహ మందు విశాఖ ఏక నక్షత్రము అయినాను పనికి వచ్చును, వదూవరులకు పార్శ్వ నాడి ఒకటైనను దోషము లేదు, విశాఖ నక్షత్ర మందు జన్మించిన స్త్రీకికృత్తిక, శ్రవణ నక్షత్రము లందు జన్మించిన పురుషునితో వివాహము పనికి రాదు.

Sakalapoojalu